21

# ఉరుముతున్న డెక్కల ధ్వనులు

## (6:1-8)

ప్రకటన గ్రంథంలోని అలంకారము, మాటలు పశ్చిమ ప్రాంతం వాక్కులో భాగంగా మారాయి. ఉదాహరణకు, "apocalypse" అనే పదాన్ని ఆలోచించు. అందరికీ తెలిసిన నిర్వచనం, "మహా, లేక పూర్తి విధ్వంసం."[1] ఆడంబరం చూపే పత్రికలు ఆ అర్థంతోనే హెడ్‌లైన్స్‌ను వేస్తాయి. ముందుకు చూచుకొని పోయే వార్తా పత్రికలు ఆ అర్థంతో వాటి హెడ్‌లైన్స్‌లో వేస్తాయి. నాశనాన్ని ప్రకటించే ప్రవక్తలు లోకపు అంతాన్ని గూర్చి జ్యోష్యం చెప్పడానికి "apocalypse" అనే పదాన్ని వాడతారు.

తరచుగా మరొక మాట "హార్‌మెగిద్దోన్" అనేది "ప్రళయాంతకమైన సంఘర్షణ," "మంచి చెడ్డ శక్తుల మధ్య లేక సైన్యాల మధ్య చివరి యుద్ధం." న్యూక్లియార్ యుద్ధ తంత్రం మీద *The Wizards of Armageddon* అనే పుస్తకముంది. ప్రకటన గ్రంథానికి సంబంధించి మరో మాట "millennium" అంటే "వెయ్యేండ్లు." ఇరవైయొకటవ శతాబ్దం దగ్గర పడుతుండగా యిది బహు సామాన్యంగా వాడుకలోనికి వచ్చింది. ఈ పదం తరచుగా కీడు కలిగించే భావంతో నింపబడింది.

ప్రకటనలో బహు ఎక్కువగా ఎరుకైన సింబల్స్‌లో 6వ అధ్యాయంలోని నలుగురు గుర్రపు రౌతులు లోకం తన్నుతాను నాశనం చేసుకొనే విధానాలను గూర్చి హెచ్చరించడానికి Billy Graham - *Approaching Hoofbeats: The Four Horsemen of the Apocalypse* అనే పుస్తకం వ్రాశాడు. Vincente Blasco-Ibanez's యుద్ధ వ్యతిరేకత అనే ఖ్యాతిగాంచిన నవలు (తరువాత సినిమా)ను *The Four Horsemen of the Apocalypse* అని పేరు పెట్టబడింది. ఈలాటి రచనలన్నీ ఆ నలుగురు రౌతులను గూర్చిన కొంత అపార్థాన్ని సూచిస్తున్నాయి, కాని ఈ అలంకారం నవీన మనస్సుతో యింకను మాట్లాడుతుందన్న వాస్తవాన్ని అవి ఉదహరిస్తాయి. Bruce Metzger యిలా అన్నాడు,

> ప్రకటనలో కొన్ని అధ్యాయాలు మన కాలానికి ఎక్కువ నేరుగా మాట్లాడతాయి. ... పుస్తకాల్లోను, వార్తాపత్రికలలోను, మాస-వార పత్రికల వ్యాసాల్లోను, రేడియో ప్రచారాల్లోను అపోకలిప్సే యొక్క గుర్రపు రౌతులు, నేడు భూమిమీద స్వారీ చేసేవారిని గూర్చి మనం చదువుతూ, వింటూ ఉంటాం.[2]

ఈ పాఠంలో, యోహాను దినాలకు నలుగురు గుర్రపు రౌతుల అర్థాలు ఏమై ఉంటాయో మనం పరిశోధన చేయబోతున్నాం. తరువాత పాఠంలో, ఆ రౌతులు ఎంత

ప్రాముఖ్యం వహిస్తారో చర్చిద్దాం.

## ఎదురు చూపు

సింహాసనాసీనుడగువాని చేతిలోనుండి ముద్రించబడిన గ్రంథాన్ని గొఱ్ఱెపిల్ల తీసికొనడం 5వ అధ్యాయం యొక్క విశేషమైయుంది (5:7). 6:1లో యోహాను యిలా అన్నాడు, "ఆ గొఱ్ఱెపిల్ల ఆ యేడు ముద్రలలో మొదటిదానిని విప్పినప్పుడు నేను చూడగా ఆ నాలుగు జీవులలో ఒకటి[3] – 'రమ్ము'[4] అని ఉరుమువంటి స్వరముతో చెప్పుట వింటిని."

ఆ గ్రంథం తెరువబడినప్పుడు తానైనా చదువుతాడు లేక అందులోని మాటలు మరెవరైనా ఒకరు తనకు చదివి వినిపిస్తాడని యోహాను తలంచియుండవచ్చు. మాటలు చదవడం లేక వినడానికి బదులు నాలుగు గుఱ్ఱాలు గంతులు వేసికొంటూ తన కంటి ముందుకు వచ్చాయి. ఆ గ్రంథం పటాలతో ఉదహరింపబడినదిగా ఉంది, ఆ పేజీలలో నుండి యోహాను దర్శనంలోనికి[5] ఉరుముకొంటూ వచ్చినట్టుంది. నేను బాలుడుగా ఉన్నప్పుడు సాధారణ వాడుకలో ఉన్న ఒక పుస్తకం నాకు జ్ఞాపకానికి వస్తుంది. ఆ పుస్తకాల్లో ప్రతి పేజీకి పైభాగాన ఒక మూలలో కార్టూనులు వరుసగా ఉండేయి. ఆ పేజీలు త్రిప్పినప్పుడు కార్టూనులకు జీవమొచ్చినట్టు కన్పించాయి.

కొన్ని విధానాల్లో, మొదటి నాలుగు ముద్రల సింబాలిజమ్ ఆ దినాల్లో ఉండిన యూదులకు, క్రైస్తవులకు ఎరుకైయున్నదే. గుఱ్ఱం మామూలుగా యుద్ధపు తలంపులను కలిగిస్తుంటుంది. "గుఱ్ఱము యుద్ధ జంతువు, ఎద్దులు వ్యవసాయానికి, గాడిదలు రవాణాకు, గుఱ్ఱాలు యుద్ధానికి."[6] గుఱ్ఱముల సంఖ్య, వాటి వేర్వేరు రంగులు పాత నిబంధనలో వాటి సమ ఉజ్జీలున్నాయి. జెకర్యా 1:8–10, 6:1–7 నాలుగు వ్యత్యాసమైన రంగులు గల గుఱ్ఱాలు దేవుని పరిచర్యలో వాడబడ్డాయి. ఏదియెలాగున్నా, జెకర్యాలోని గుఱ్ఱాలకును, ప్రకటన 6లోని[7] గుఱ్ఱాలకును చెప్పుకోదగ్గ వ్యత్యాసముంది. చివరి పరిశీలనలో అపొకలిప్సేలోని నలుగురు గుఱ్ఱపు రౌతులు సమములేనివైయున్నాయి.

## కార్యము!

**విజయము (6:1, 2)**

ముద్రలలో మొదటిది విప్పినప్పుడు, యోహాను ఒక తెల్లని గుఱ్ఱాన్ని చూచాడు, గుఱ్ఱం మీద కూర్చున్నవాని చేత విల్లు ఉంది: "మరియు నేను చూడగా, ఇదిగో ఒక తెల్లని గుఱ్ఱము కనబడెను; దానిమీద ఒకడు విల్లుపట్టుకొని కూర్చుండియుండెను. అతనికి ఒక కిరీటమియ్యబడెను;[8] అతడు జయించుచు, జయించుటకు బయలువెళ్లెను" (2 వ.). (పేజీ 104 చూడు.)

ఈ రౌతు చేతిలో విల్లుంది, సైనిక బలాన్ని సూచించే ఆయుధం (కీర్తన. 46:9; యిర్మీయా 51:56; యెహెజ్కేలు 39:3, 9; హోషేయ 1:5 చూడు). మొదటి ముద్రలోని

సింబాలిజమ్ విజయమనే చర్చనీయాంశాన్ని సూచిస్తుంది: "ప్రాచీనుల మధ్య తెల్లని గుఱ్ఱము విజయమునకు గురుతుగా వాడబడేది."[9] ఈ రౌతుకు యివ్వబడిన కిరీటము రాజ మకుటం కాదు (*diadema*) అది విజయ మకుటం (*stephanos*).[10] పైగా "జయించుచు" "జయించుటకు" అనే మాటలు *nike* ("విజయము") అనే క్రియా వాచకమునుండి వచ్చింది.

జయశీలియైన ఈ రౌతును మనం గుర్తించడానికి వీలుందా? నాల్గవ రౌతును "మరణము" అని గుర్తించిన వాస్తవాన్ని బట్టి (6:8) ప్రతి రౌతుకు ఒక సాధారణమైన పేరు యివ్వవచ్చునని సూచిస్తుంది. ఇది వాస్తవమైనందున, "తెల్లని గుఱ్ఱం మీద సవారీ చేసే ఒకడు ఎవరిని లేక దేనిని సూచిస్తున్నట్టు?"[11]

చాల కాలం క్రిందట, నేను ప్రకటన ఉపదేశించడం మొదలుపెట్టినప్పుడు, ఈ సవారీ చేసే వ్యక్తి యేసు అని రూఢిపరచుకున్నాను. క్రీస్తు 19వ అధ్యాయంలో తెల్ల గుఱ్ఱం మీద కన్పిస్తారు. ఈ భావన మీద చాలమంది నడుస్తారు, అది కరక్టే కావచ్చు;[12] అయితే కాలం గడిచేకొద్ది, Frank Pack వ్యక్తపరచిన తీర్మానానికే నేను వచ్చి చేరుకున్నాను: "ఈ గుఱ్ఱపు రౌతునకును, 19:11లో వర్ణింపబడిన గుఱ్ఱపు రౌతునకును ఉన్న ఒకే సంబంధం ... గుఱ్ఱము యొక్క రంగు మాత్రమే."[13] కొన్ని తారతమ్యాలను ఆలోచించు:

| మొదటి రౌతు (ప్రకటన 6:2) | యేసు (ప్రకటన 19:11–16) |
|---|---|
| ఒక కిరీటము | అనేక కిరీటములు (12 వ.) |
| విజయ కిరీటము (*stephanos*) | ఏలిక కిరీటములు (*diadems*) (12 వ.) |
| విల్లు చేతనుంది | ఖడ్గముంది (15 వ.) |
| ముగ్గురు రౌతులు వెంట వచ్చారు | పరలోక సైన్యం వెంబడించింది (14 వ.) |
| పేరు చెప్పబడలేదు | పేరు పెట్టబడింది (11–13, 16 వచనాలు) |
| వస్త్రములు ప్రస్తావించబడలేదు | రక్తంలో ముంచిన వస్త్రం ధరించుకున్నారు (13, 16 వచనాలు) |
| జయించుకుంటూ వెళ్లుతున్నాడు | న్యాయమును జరిగిస్తున్నారు (11, 15 వచనాలు) |

ఈ రౌతును తక్కిన ముగ్గురు రౌతులలో గుర్తింపవలసి వస్తున్నట్టు సందర్భం కోరుతుంది. నాశనము చేయు వ్యక్తులలో అవసరమైన భాగం భూమిమీదికి వదిలినట్టుంది. దీన్ని గూర్చి కొంచెంసేపు ఆలోచించు: నలుగురు రౌతులు ఒకే విధంగా, నాలుగు జీవులచేత పరిచయం చేయబడ్డారు. (ఆ నాలుగు జీవులు యిక ఏ యితర ముద్రలను

పరిచయం చేయలేదు.) ఈ నలుగురు రౌతులు ఒక యూనిట్‌గా పని చేస్తున్నట్టున్నారు. పైగా, "నాలుగు" "కాస్మిక్ నెంబరే"[14] – అది ఈ భూమికి సంబంధించిన అంకె – భూమిని పాడు చేయడానికి ఈ నలుగురు రౌతులను అది సూచిస్తుంది.[15]

6వ అధ్యాయంలోని రౌతు 19వ అధ్యాయంలో ఉన్న (క్రీస్తు) రౌతుకు తారతమ్యం తెలిపేదిగా ఉండనుద్దేశింపబడిందని నేను ఒప్పించబడ్డాను:[16] 6వ అధ్యాయంలోని గుఱ్ఱపు రౌతు జయించినవాడే,[17] కాని నిజమైన విజేత క్రీస్తు అయి ఉంటారు.[18]

నేను రైటైయుంటే, ఈ మొదటి రౌతు మీద ఏ పేరు అంటించుదాం? "ఏకాధిపత్య లక్షణం" లేక "పేరాశ?"[19] మరొకనికి చెందింది తనకు కావాలని ఒక గుంపుచే ఆశింపబడి తరచుగా భౌగోళిక పోరాటం రేగుతూ ఉంటుంది. పోరాటానికి మూలమైనదాని గూర్చి యాకోబు మాట్లాడినప్పుడు, – అంతర్జాతీయమైన, జాతీయమైన, లేక వ్యక్తిగతమైనదైనా – అతడు యిలా రాశాడు, "మీలో యుద్ధములును పోరాటములును దేనినుండి కలుగు చున్నవి? మీ అవయవములలో పోరాడు మీ భోగేచ్ఛలనుండియే గదా?" (యాకోబు 4:1; KJV). ఈ విధంగా మొదటి రౌతు రెండవ రౌతునకు రంగం సిద్ధం చేశాడు:

**అల్లరి (6:3, 4)**

> ఆయన రెండవ ముద్రను విప్పినప్పుడు – రమ్ము అని రెండవ జీవి చెప్పుట వింటిని. అప్పుడు ఎఱ్ఱనిదైన[20] వేరొక గుఱ్ఱము బయలువెళ్లెను; మనుష్యులు ఒకని ఒకడు చంపుకొనునట్లు[21] భూలోకములో సమాధానము లేకుండ చేయుటకు ఈ గుఱ్ఱము మీద కూర్చున్నవానికి అధికార మియ్యబడెను; మరియు అతనికి ఒక పెద్ద ఖడ్గమియ్యబడెను[22] (3, 4 వచనాలు). (పేజీ 105 చూడు.)

తెల్ల గుఱ్ఱముపై కూర్చుండినవాని గూర్చి మనం ఏకీభవించలేకపోవచ్చు; రెండవ రౌతుకు పేరు అతికించడంలో మనకు ఏ తొందర ఉండదు: అతడు రక్త వర్ణపు గుఱ్ఱాన్ని సవారి చేశాడు. అతడు లోకంనుండి సమాధానాన్ని తోలివేశాడు, వ్యక్తిగతమైన వైరుధ్యం లేకుండగనే ఒకనినొకడు చంపుకునేటట్టు అతడు మనుష్యులను ప్రేరేపించాడు. రోమీయుల లెజియనులచే ప్రఖ్యాతి చేయబడిన యుద్ధ ప్రాణాంతకమైన ఖడ్గమును అతడు ఉపయోగించాడు.

దేశాలను పాడుచేయు క్రూరమైనది రక్తసిక్తమైనదియునై దేశములను పాడుచేయునదై యుంటుంది, కుటుంబ పరిధులలో శూన్య స్థలాన్ని నిలిపి తల్లుల హృదయాలను భగ్నం చేస్తుంది. ఇది యుద్ధం,[23] వేలకొలది మందిని – పిల్లలు, యింకను యితర నిర్దోషులలో వేలమందిని భయంకరముగా లయపరచేది.

**శోధనలు (6:5, 6)**

యుద్ధానికి తప్పనిసరియైన ఫలితము ఆర్థిక యిబ్బంది.[24] గనుక మూడవ రౌతు పంపబడ్డాడు:

ఆయన మూడవ ముద్రను విప్పినప్పుడు–రమ్ము అని మూడవ జీవి చెప్పుట వింటిని. నేను చూడగా, ఇదిగో ఒక నల్లని[25] గుఱ్ఱము కనబడెను; దానిమీద ఒకడు త్రాసు చేత పట్టుకొని కూర్చుండి యుండెను. మరియు–దేనారమునకు ఒక సేరు[26] గోదుమలనియు, దేనారమునకు మూడు సేర్ల యవలనియు,[27] నూనెను ద్రాక్షారసమును పాడుచేయ వద్దనియు, ఆ నాలుగు జీవులమధ్య ఒక స్వరము పలికినట్టు నాకు వినబడెను (5, 6 వచనాలు). (పేజీ 106 చూడు.)

రౌతునకు సహజము కాని పరికరాన్ని తీసికొని వెళ్లాడు: మొదటి రౌతు చేతిలో విల్లును, రెండవవాని చేతిలో ఖడ్గమును ఉండగా, మూడవవాని చేతిలో త్రాసు ఉండి – ప్రస్తావించబడిన ధాన్యం తూయబడుతున్నట్టుంది. ఒకని భోజనం తూచడంలో, పరిమితి సరఫరా గుప్తం చేయబడింది (లేవీ. 26:26; యెహెజ్కేలు 4:16). కనీసం, సగటు మనిషి తీసికోగల మోతాదు పరిమితి చేయబడింది – "ఒక దేనారమునకు ఒక సేరు గోదుమలనియు, దేనారమునకు మూడు సేర్ల యవలనియు" ప్రతిపాదనలో చూపబడినట్టే.

సాధారణమైన కూలివానికి దేనారము ఒక దినపు కూలి (మత్తయి 20:2 చూడు). "ఒక దినమంతటికి సాధారణమైన ఆకలి గల వ్యక్తికి సరిపోవునంత"[28] ఈ విధంగా, కష్ట కాలములు చిత్రించబడ్డాయి. పనివాడికి తన పోషణకు మాత్రమే గోదుమలు సరిపోతాయి – కుటుంబంలో మరెవరికి మిగలకుండ కుటుంబాలు గల మనుష్యులు బార్లి కొనుక్కోవాలి. బార్లి లేక యవలు పేదల భోజనం – జంతువులకు కూడ వాటిని మేపుతారు[29] – యిది చౌక: దేనారానికి మూడు సేర్లు బార్లి.

ప్రాచీన రచయితల ప్రకారం, యిప్పటి రేట్లు ఎనిమిదినుండి పదహారు రెట్లు గోదుమలు యవలు ఖరీదు ఉన్నట్టు చెప్పబడింది. ఈ చిత్రం రేట్లు అధికమైన దానికి సంబంధించింది.

మిగిలినవాటి సంగతి – ఒలీవ నూనె, ద్రాక్షారసము పరిస్థితి ఏమి? సాధారణమైన పౌరుడు వీటిని కొనలేడు[30] – "నూనెను ద్రాక్షారసమును పాడుచేయవద్దు" అని క్లుప్తంగా ఆజ్ఞాపింపబడింది.[31]

మూడవ రౌతు దడదడలు చేసికొంటూ దేశంలో వెళ్లినప్పుడు, సూర్యోదయంనుండి సూర్యస్తమయంవరకు కేవలం తన కుటుంబాన్ని పోషించుకొనడానికే, బట్టలకు గాని, యింటికి గాని లేక జీవితపు అవసరతలకు గాని ఏమీ మిగలకుండ సరిపోతుంది! నీ జీతం అలాగే మిగిలిపోయి ఉండగా, యింటి సామానుల ఖరీదు 1,600 శాతం ఎక్కిందంటే ఎంత కష్టంగా ఉంటుందో యోచించు!

**కష్టము (విపత్తు) (6:7, 8)**

యుద్ధ పర్యవసానంతోనే కడతేరి పోలేదు. నాల్గవ రౌతు యింకా రానైయున్నాడు, భయకంపితుడగు రౌతు పాండుర వర్ణ గుఱ్ఱం మీద కూర్చున్నాడు:

ఆయన నాలుగవ ముద్రను విప్పినప్పుడు – రమ్ము అని నాలుగవ జీవి చెప్పుట వింటిని. అప్పుడు నేను చూడగా, ఇదిగో పాండుర వర్ణముగల ఒక గుఱ్ఱము కనబడెను; దానిమీద కూర్చున్నవాని పేరు మృత్యువు. పాతాళ లోకము వానిని వెంబడించెను.

ఖడ్గమువలనను కరవువలనను మరణమువలనను భూమిలోనుండు క్రూర మృగములవలనను భూనివాసులను చంపుటకు[32] భూమియొక్క నాలుగవ భాగముపైన అధికారము వానికియ్యబడెను (7, 8 వచనాలు). (పేజీ చూడు 107.)

నాల్గవ రౌతు యొక్క గుఱ్ఱము భయము పుట్టించు రంగు గలది. "ashen" ("pale"; KJV) తర్జుమా చేయబడింది *chloros* అనే గ్రీకు పదంనుండి "పచ్చ" రంగు పదం. ఈ రౌతు "pale green" (NRSV), ఎప్పుడో చచ్చిన దేహంవలె.

ఘోరాకృతిగల రౌతు పాండుర వర్ణముగల గుఱ్ఱము, మరణం మీద కూర్చున్నాడు. అతని పని యితర రౌతులచే విడువబడిన ఘోరమైన పంటను పోగు చేయడమే. మరణమునకు వెంటనే పాతాళం ఉంది, అది దేహాలు లేని ఆత్మల[33] నివాసమై ఉంది. పాతాళాన్ని యిది "అయిదవ రౌతని" అనుకోకూడదా? ప్రకటనలో, పాతాళము మరణంతో జతచేయబడింది (1:18; 20:13, 14). ఆ రెండును కలిసి పని చేశాయి: మరణం శరీరాన్ని కోరుకుంటే, పాతాళం ఆత్మను నిలువ చేసుకొంటుంది.

మరణము తరచుగా పుర్రె ముఖంతో చిత్రించబడుతుంది. పాతాళము ఖాళీ సమాధి గాను … అదోరకమైన జీవి మార్గంలో తోలుతూ, "తన వంకర తిరిగిన అవయవాలను ఈడ్చుకొంటూ వస్తున్నట్టు చిత్రింపబడుతుంది."[34] మరణం వెంటపడి చచ్చినవారిని మింగుతూ … వచ్చినట్టు నేను పాతాళాన్ని చూస్తాను. ఈ రెండును భయంకరమైన జోడి.

మొదటి ముగ్గురు రౌతులవలన విడువబడిన భయంకరమైన పంటను కోయడంతో పాటు "ఖడ్గమువలనను[35] కరవువలనను[36] భూమిలోనుండు క్రూర మృగమువలనను[37] భూనివాసులను చంపుటకు మరణమును, పాతాళ లోకమును సెలవియ్యబడ్డాయి." పోరు ముగిసిన వెంటనే యుద్ధ ఫలితాలు నిలిచిపోవు. యుద్ధంలో చివరి గుండు పేల్చిన తరువాత – వ్యాధి, ఆకలి, బాధ, మొదలైనవాటిలో జనులు చనిపోవడం అసహజం కాదు.

యెరూషలేమును దాని పాపముల నిమిత్తము దేవుడు శిక్షించడానికి ఉపయోగించిన మరణపు నాలుగు ఏజెంట్లు అవే అయ్యుండడం ప్రముఖంగా ఉండవచ్చు. "మనుష్యులను పశువులను నిర్మూలము చేయవలెనని నేను ఖడ్గముచేతను క్షామముచేతను దుష్ట మృగముల చేతను ఈ నాలుగు విధముల యెరూషలేముమీద తీర్పుతీర్చెదనని" దేవుడు ప్రవక్తతో యెహెజ్కేలు 14లో చెప్పాడు (21 వ.). పాపం దాని ఫలితాలను కలిగి ఉంది. "మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును" (గలతీ. 6:7). దేశం విషయంలో కూడ అదే సత్యం.

## వర్తింపా?

నలుగురు గుర్రపు రౌతులు తొందరలు చేస్తారనేది విదితం, అయితే దేవుని సంకల్పంలో ఈ రౌతులను గూర్చియు, వారి ఉద్దేశాన్ని గూర్చియు ఎక్కువ ప్రత్యేకించి చెప్పవచ్చా?

మొదటి నాలుగు ముద్రలు ప్రాథమికంగా (కేవలం దానికే కాకపోయినా) రోమా సామ్రాజ్యాన్ని శిక్షించడానికి ఉద్దేశింపబడినట్టు కొందరు ఒప్పింపబడ్డారు. దుష్టత్వం శిక్షింపబడకుండ తప్పిపోయేది లేకయుండగా,[38] దర్శనం యొక్క ప్రాథమిక ఒత్తిడి అదేనన్న విషయాన్ని నేను అనుమానిస్తాను: (1) అది రోమీయులో లేక క్రైస్తవులో అవి అణగదొక్కే మార్గంలో ఎవరు తమ్మును తాము నిలుపుకుంటారో సార్వత్రికంగా వారందరు బయలుపరచబడిన విపత్తులను అనుభవిస్తారు.[39] (2) ఈ రౌతుల వెంట అయిదవ ముద్ర వచ్చింది. "నాథా, ... యెందాక తీర్పు తీర్చకయు, మా రక్తము నిమిత్తము భూనివాసులకు ప్రతిదండన చేయకయు ఉందువని" హతసాక్షులైన పరిశుద్ధులు కేకలు వేసినట్టు అది బయలుపరచింది (6:10). ఈ గుర్రపు రౌతులు పయనించిన రోడ్డు చంపబడినవారి రక్తంచే మరకలు పడిందని ఊహించడం సహజం.[40] (3) హతసాక్షుల చిత్రం వెంట ఆరవ ముద్ర వచ్చింది (6:12-17), దుష్టులను శిక్షించడంతో అది అక్కర కలిగి ఉంది - గత ముద్రలు వేరొక దానిని సూచిస్తున్నట్టు గుప్తం చేయబడింది.

దీనినంతటిని ఆలోచనలోనికి తీసికొని, నలుగురు రౌతులను వ్యాఖ్యానించడానికి పిలుపునిచ్చింది - సార్వత్రికమైన విపత్తుతో మొదటి శతాబ్దపు క్రైస్తవులు ఎదుర్కొనే సమస్య అనే ఐడియాను వ్యాఖ్యానం కలపాలి. దీన్ని నేను వ్యక్తపరచడం పరిపూర్ణతకు బహు దూరంగా ఉంది, కాని దీన్ని నన్ను పంచుకొననిమ్ము:

> మనిషి పేరాశకు ప్రతిఫలంగా (మొదటి రౌతు), అల్లరి మరియు శోధన బాధ (రెండవ, మూడవ రౌతులు) లోకం మీదికి విప్పబడ్డారు. బాధలతో చేరికగా కష్టము, విపత్తు పాపభూయిష్టమైన లోకంలో స్వాభావికమైనవి (నాల్గవ రౌతు).
>
> అల్లరి, శోధన, బాధ, కష్టము, విపత్తులు మనుష్యులందరికి వస్తాయి, కాని క్రైస్తవులు రెండంతలు పొందుతారు: యేసును వెంబడించేవారు జీవితం యొక్క సాధారణమైన సాధక బాధలకు లోనవ్వడం మాత్రమే గాక, వారు అపార్థం చేయబడిన వారై తరచుగా తమ విశ్వాసమును బట్టి హింసింపబడతారు.

"క్రైస్తవులు రెండంతలు పొందుతారు" అనేదానికి ఉదాహరణగా, మూడవ రౌతునందు వ్యక్తీకరించబడిన మూడవ రౌతును ఆలోచించు: "క్రైస్తవ సమాజానికి విరోధంగా వాడబడిన ప్రాథమిక ఆయుధం మార్కెట్టు స్థలంనుండి బహిష్కరించడం, ఆర్థిక తులాదండాన్ని ఎవరు ప్రతిఘటిస్తారో వారు విశ్వాసాన్ని వదలుకొనేలా బలవంత పెట్టబడతారు."[41]

ప్రకటన సందేశం మొదటిగాను, ప్రముఖంగాను "తన బానిసలైనవారికి" యివ్వబడినందున (1:1), 6:1-8లోని నలుగురు రౌతులు తమ్మును అణగద్రొక్కడానికి ముందుకు సాగుతున్నందున యోహానును తక్కిన క్రైస్తవులును దీన్ని చూడాలని యేసు కోరుకున్నట్టు నేను నమ్ముతున్నా.

యోహానుకు కన్పించినట్టుగా దీనిని దృష్టి ఉంచడానికి ప్రయత్నించు. మెత్తని పందెపు గుర్రాలను నీ మనస్సునందు చిత్రించుకోకు - పెద్ద యుద్ధ అశ్వాలను మనస్సులో పెట్టుకో "ముక్కు రంధ్రాలలో గుండా జ్వాలలను వెళ్లగ్రక్కుతూ సైన్య భాగంలో తమ భయంకరమైన గిట్టలను పైకెత్తుతూ గాలిని పాదాలతో తొక్కినట్టు వెళ్లుతు."[42] పైగా,

రౌతులు "చరిత్ర కాలంలో ఒకరి వెంట ఒకరు వచ్చినట్టు సూచింపబడరని మనస్సులో ఉంచుకోవాలి."[43] చరిత్ర కాలక్రమంలో వారు కన్పించడానికి బదులు, వారు తార్కిక క్రమంలో కన్పిస్తారు.[44]

అప్పుడు, నలుగురు రౌతులు ఒకరి ప్రక్కన ఒకరు తన యుద్ధ - అశ్వాలను గంతులు వేయించుకొంటూ తమ కాళ్ల గిట్టలతో దంచుతూ, కండ్లు మెరుస్తూ, వాటి జూలు గాలిలో తేలాడుతూ, వాటిని తోలేవారు నీమీద పడడానికి వాటికి ఆజ్ఞాపించినట్టు ఊహించుకో.[45] నీ మనస్సు ఒప్పుకుంటే, వాటి నాసికా రంధ్రాల గుండా వేడి గాలులు నిన్ను తాకుతూ, వాటి డెక్కలు నీ మాంసాన్ని చీల్చి, నీ ఎముకలను విరుగ దొక్కుతూ, నీ దేహంలోనుండి ప్రాణాన్ని తీసివేశాయనుకో.

Earl Palmer యిలా అన్నాడు, "అపొకలిప్స్‌లాంటి నాలుగు గుర్రాలు వాటి రౌతులు వంటి భీతినిగొలిపే భయంకర చిత్రం వేరొకటి లేకపోవచ్చు"[46] వీటివెంట వచ్చే ముద్రలను నీవు అభినందించాలంటే, నీవు ఆ భయంకరత్వాన్ని ఫీల్ కావాలి. మొదటి శతాబ్దపు క్రైస్తవుల స్థానంలో నిన్ను నీవు ఉంచుకొని, వారు ఏ అపాయంతో జీవించారో దాన్ని రుచి చూడు!

## ముగింపు

తరువాత పాఠంలో, ఆ నలుగురు రౌతులు నేడు మన జీవితాల మీద కూడ ఎలాటి ప్రభావాన్ని కనుపరచుతారో ఆలోచిస్తూ మన స్టడీని కొనసాగిస్తాం. ఏదియెలాగున్నా, ఈ స్టడీని మనం ముగించడానికి ముందుగా, "అంతటి భయంకరమైన దర్శనంతో దేవుడు క్రైస్తవులకు తన సందేశాన్ని ఎందుకు ఆరంభించాలి?" అని మనం అడగాలి. ముద్రలు విప్పడానికి ఆరంభించినప్పుడు, యోహాను సమాధాన సందేశం కొరకు కనిపెట్టియుండవచ్చు. దానికి బదులు అతడు సమస్యలు జ్ఞాపకం చేయబడ్డాడు. ఎందుకు? దేవుని మనస్సును మనం ఎరుగలేము, కాని ఈ నలుగురు రౌతులను పంపడానికి సాధ్యమయ్యే కొన్ని ఉద్దేశాలను పరిచయం చేస్తాను.

(1) *ఎదుట ఉన్న దానికొరకు క్రైస్తవులను సిద్ధపరచడానికి.* "ముందు హెచ్చరిక ముందుగా సన్నద్ధుని చేయడమే" అనే లోకోక్తితో నేను ఏకీభవిస్తాను.

(2) *దేవుడు యింకను అధికారంలోనే ఉన్నాడని నొక్కి చెప్పడానికి.* ఎనిమిది వచనాలను చదువు. "రమ్ము!" "యివ్వబడినది" వంటి ప్రయోగాలను గుర్తించు. దేవుడు అనుమతించని దేనిని ఆ గుర్రపు రౌతులు చేయలేదు.

(3) *క్రైస్తవుల సమస్యలను దేవుడు హద్దులో ఉంచుతాడని నొక్కి పలకడానికి.* తాము సహింపగల దానికంటె ఎక్కువగా దేవుడు శోధింపబడనీయ్యడు అని 1 కొరింథీ. 10:13 నొక్కి చెప్పుతుంది. 6:8లో ఆలాటి భావన సింబాలిక్‌గా వ్యక్తపరచబడింది - మరణము పాతాళ లోకం యొక్క అధికారము "భూమిమీద నాల్గవ వంతువరకు అనేదానితో"[47] మనలను బాధించేవారిపైన దేవుడు పరిమితులను ఏర్పాటు చేస్తాడు.

(4) *మనం దాన్ని "మంచిగా" ఆలోచించినా, "చెడ్డగా" ఆలోచించినా, జరుగుతున్న*


వాటన్నిటిలో దేవుడు చురుకుగానున్నాడని ఉపదేశించడానికి. 6:1–8లో అతి ప్రాముఖ్యమైన పాఠాల్లో యిది ఒకటి. దీన్ని తరువాత పాఠంలోను, ఆ తరువాత వాటిలోను మనం ఎక్కువగా చర్చించుదాం. తాను ఏమి చేస్తున్నాడో దేవునికి తెలుసు. మనం ఆయనను నమ్మడానికి నేర్చుకోవాలి![48]

## సూచనలు

[1]ఈ పాఠంలో ఆంగ్ల పదాలకు నిర్వచనాలను *American Heritage Electronic Dictionary,* 3d ed. (1992)నుండి తీసుకున్నాం. నిఘంటువు వాడుకలోని అర్థాన్నిస్తాయి కాని బైబిలు అర్థాలు తెలుపవు. అనేక విషయములను జ్ఞాపకం ఉంచుకో. [2]Bruce M. Metzger, *Breaking the Code: Understanding the Book of Revelation* (Nashville: Abingdon Press, 1993), 59. [3]తక్కిన జీవులు "రెండవ" (4:3), "మూడవ" (4:5), మరియు "నాల్గవ" (4:7) అని గుర్తింపబడినందున "సింహమువంటిది" " మొదటిదై" యుంటుంది (4:7). (ఆ నాలుగింటి వర్ణనకు 4:7ను చూడు.) [4]కొన్ని ప్రాచీన ప్రతులలో "వచ్చి చూడుము" (KJV చూడు) అని ఉన్నాయి. యోహానును అడ్రస్ చేసినట్టుగా చెప్పుతుంది. ఏదియెలాగున్నా, చేతిప్రతుల సాక్ష్యము "రమ్ము" అనే ఉన్నందున, రౌతులను ఆజ్ఞాపించినట్టుంది. [5]ఈ ప్రతిపాదన Billy Graham, *Approaching Hoofbeats: The Four Horsemen of the Apocalypse* (New York: Avon Books, 1985), 71నుండి సేకరించబడింది. [6]Eugene H. Peterson, *Reversed Thunder* (San Francisco: HarperCollins Publishers, 1988), 74. [7]జెకర్యా గుర్రాలు రథాలను లాగాయి, ప్రకటన 6లోని గుర్రాలు రౌతులను కలిగి ఉన్నాయి. జెకర్యాలోని గుర్రాలు రిపోర్టు తెచ్చాయి, ప్రకటన గుర్రాలు నాశనాన్ని తెచ్చాయి. మూడో వ్యత్యాసం రంగు: రంగు ఏలాటి నాశనాన్ని అమలు చేస్తుందో ప్రకటనలో చెప్పబడింది. [8]2వ వచనంలో ఉన్న విశేషణం విల్లులు కిరీటాలతో చిత్రింపబడిన పార్తీయ రౌతులను గుర్తు చేస్తుంది. ప్రకటన 1లో ఉన్న "రోము యొక్క వైరి: పార్తీయ" అనే వ్యాసాన్ని చూడు. రోము పార్తీయులచేత బాధింపబడతాదనడానికి సూచనగా కొందరు ఈ సింబాలిజం నమ్ముతారు; ఈ సింబాలిజం జయించే ఏ శక్తినైనా అది రోముగాని, పార్తీయగాని మరేదైనా జయించే దేశాన్ని సూచిస్తున్నట్టు కొందరు నమ్ముతారు. [9]Frank Pack, *Revelation,* Part 1, The Living Word Series (Austin, Tex.: R. B. Sweet Co., 1965), 64. James M. Efird, *Revelation for Today* (Nashville: Abingdon Press, 1989), 70 కూడ చూడు. [10]ప్రకటన 1లోని "ధనముగల పేద సంఘం" అనే పాఠంలోని కిరీటముల నోట్సు చూడు.

[11]ఈ పాఠంలో రెండు న్యాయమైన అవకాశాలను సూచించాను: తెల్లని గుర్రం మీద కూర్చుండినవాడు – యేసు అయినా అయ్యుండాలి లేదా/ ఏకాధిపత్యం (imperialism) అన్నా అయ్యుండాలి. ఇతర సలహాలు యివ్వబడ్డాయి. ఒక ప్రత్యేకమైన చరిత్ర పాత్రగా "continuous - historical" విధానం వారు భావించారు. ఈ విధానంలోని బలహీనత యొక్క చర్చకొరకు, ప్రకటన 1లో, "మంచి ప్రారంభం సగం జరిగించినట్టే" అనే పాఠంలో చూడు. భవిష్యత్ విధానం (వెయ్యేండ్ల పరిపాలనావాదులు) ఈ రౌతును "క్రీస్తు విరోధిగా" గుర్తిస్తారు (ఒక ప్రత్యేకమైన వ్యక్తియని భావిస్తారు). భవిష్యత్ వాదం యొక్క బలహీనతకొరకు, "మంచి ప్రారంభం సగం జరిగించినట్టే" అనే పాఠాన్ని ప్రకటన పుస్తకం 1లో చూడు. ప్రత్యేకమైన చారిత్రక వ్యక్తిగా (యేసును తప్ప వేరెవరిని) గుర్తించడమంటే, అపొకలిప్టిక్ భాషా స్వభావాన్ని అలక్ష్యం చేసినట్టే ఔతుంది. [12]ఈ స్థితికి బలమైన సపోర్టు William Hendriksen, *More Than Conquerors* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 113-17. [13]Pack, 64. [14]"నాలుగు" యొక్క సింబాలిక్ అర్థం చర్చకొరకు "ప్రకటన, పుస్తకం 1లో" కన్పించే చర్చను చూడు. [15]తెల్ల గుర్రం మీద కూర్చుండినవాడు క్రీస్తు కాడన్న ఉద్దేశాన్ని బలపరచడానికి యితర వాదాలు యివ్వబడ్డాయి. ఉదాహరణకు, గొర్రెపిల్ల (క్రీస్తుకు) ముద్రలు విప్పడం, వెంటనే తెల్లని గుర్రం ఎక్కి రావడం పొందిక లేనట్టు ఉంటుంది. [16]19వ అధ్యాయంలో క్రీస్తు తెల్లని గుర్రము మీద ప్రత్యక్షమైనప్పుడు, 11వ వచనంలో "ఇదిగో" అనే పదాన్ని వినియోగించి ఆశ్చర్యాన్ని, ఉత్సాహాన్ని సూచించాడు. విజయాశ్వం మీద యేసును చూడడం రెండవసారి కాక మొదటిసారియే అయినట్టయితే యోహాను ఆశ్చర్యాన్ని, ఉత్సాహాన్ని కనుపరచే అవకాశముంది. [17]దుష్టశక్తులకు విజయం ఆరోపించడంలో ప్రకటన వెనుకాడదు (ఉదాహరణకు, 13:7 చూడు); నిజమే, ఆ విజయం

అల్ప కాల విజయం, అయినా అది విజయమే. [18]నా ఉద్దేశం చెప్పిన తరువాత, మొదటి రౌతు యేసా కాదా అనే విషయంలో మౌఢ్యంగా ఉండకూడదని హెచ్చరిస్తున్నాను. ఏ స్థితికైనా న్యాయమైన స్థితిని ఆ రెండింటిలో దేనికైనా యివ్వవచ్చు. మంచివారు పేరుగాంచిన పండితులు యిరువైపున నున్నారు ఒకరు తీసికొనే స్థితి ఏదైనా, ప్రాథమిక తీర్మానం ఒక్కటే. నలుగురు రౌతుల దర్శనము క్రైస్తవులకు కలిగే కష్ట కాలాన్ని గూర్చి చెప్పబడింది: అవి మొదటి రౌతుతో ప్రారంభమా, రెండవ రౌతుతో ప్రారంభమా అనేదే వ్యత్యాసం. [19]"ఇంపీరియలిజంకు" నిర్వచనం "భూభాగాన్ని సంపాదించడంవలన దేశం యొక్క అధికారాన్ని విస్తరింప జేసికొనడం లేదా ఆర్థిక రాజకీయ (పలుకుబడిని) యితర దేశాలపై స్థాపించడమని నిఘంటువు చెప్పుతుంది." నేను ఆ పదాన్ని వినియోగించడంలో, ఇతరులపై అధికారాన్ని చెలామణి చేయడం ఒక దేశంచేతనే గాని వ్యక్తివలననే గాని. [20]"నిప్పు" అనే గ్రీకు పదంనుండి "ఎరుపు" అనేది తర్జుమా చేయబడింది. CEVలో "నిప్పువంటి ఎరుపు" అని ఉంది.


(రోమా ఖడ్గము ఒర)

[21]"Slay" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదమే "slain" అని 5:6, 9, 12లో ఉంది. "ప్రజలు ఒకరినొకరు చంపుకొనుట" అని CEV అంది. [22]1:16; 2:12లో "ఖడ్గము" అని తర్జుమా చేయబడింది ఒక గ్రీకు పదంనుండి "ఖడ్గము" అని యిక్కడ తర్జుమా చేసింది మరో గ్రీకు పదంనుండి. ఇక్కడ ఉపయోగింప బడిన పదం *machaira*, రోమా సైన్యంచే సమీపంగా ఉండి యుద్ధం చేసేది. ఇది "గొప్ప" ఖడ్గమని పిలువబడింది. (పాంపే శిథిలాలలో *machaira* లభించింది, $19^1/_2$ అంగుళాల పొడవు రెండు అంగుళాల వెడల్పుంది) రోము యొక్క సైనిక విజయాలలో యిది ప్రధానమైనదైయుంది; కొందరు అనుకొన్నట్టు *machaira* అనేది ప్రాథమికంగా యాజకులు బలికై ఉపయోగించే వొంగిన కొనగల బ్లేడు కాదు. [23]"ఒకనినొకడు" చంపుకుంటున్నట్టు లేఖనం మాట్లాడుతున్నందున, ప్రత్యేకించి అంతర్గత కలహమును సూచించుతున్నట్టు కొందరు తలంచుతారు. అంతర్గత కలహము బహు భయంకరమైనది – ఎందుకంటే సహోదరుడు మరొక సహోదరుని చంపుకొనడమది. [24]ఈ ప్రతిపాదన యొక్క సత్యాన్ని అలాటి పరిస్థితులున్న దేశపు జనులు దీనికి సాక్ష్యమియ్యగలరు. యుద్ధం మరోచోట జరగడమైతే, తాత్కాలికంగా దేశపు ఆర్థిక వ్యవస్థ మెరుగుపడవచ్చు (కొద్దిమంది ధనికులు కావచ్చు). ఏదియెలాగున్నా, దేశపు అంతరంగ సమస్యలను పరిష్కరించడంనుండి యుద్ధం ధనాన్ని, సమయాన్ని, ప్రయాసను మార్గంనుండి మళ్లిస్తుంది – దేశం బాధలు పడుతుంది. [25]లేఖనాల్లో, నలుపు చింతను దుఃఖాన్ని సూచిస్తుంది (యెషయా 50:3; యిర్మీయా 4:28; 14:2; KJV చూడు). కొన్నిసార్లు ఆహారపు కొరతతో అది సంబంధం కలిగియుంది (యిర్మీయా 14:1, 2; విలాప. 5:10; KJV). [26]ఈ లేఖనంలో ఉన్నట్టే "quart" ("కొలత") అనే మాటను సరిగా తర్జుమా చేయడం కష్టం. క్రొత్త నిబంధన వ్రాయబడుతుండిన కాలపు తూనికలకు (కొలతలకు) నేటి కొలతలకు వ్యత్యాసముంది. పైగా కొలతలు దేశంనుండి దేశానికి మారుతూ ఉంటాయి. (బ్రిటిష్ దేశపు quart to US quartకు వ్యత్యాసముంది.) మన పని కొరకు, నీవు నివసించే చోటు దాన్ని ఎలా తీసికొంటారో అలా తీసికోవచ్చు. [27]"దేనారము" అనేది గ్రీకు భాషలోనుండి వచ్చింది. KJVలో "penny" అని ఉంది; కాని NKJV "denarius" అంది. [28]W. E. Vine, *The Expanded Vine's Expository Dictionary of New Testament Words,* ed. John R. Kohlenberger III with James A. Swanson (Minneapolis, Minn.: Bethany House Publishers, 1984), 724. పేరు తెలియని ఒక ప్రాచీన అధికారంనుండి ఈ మాటలు కోట్ చేయబడింది. హెరొడొటస్ కావచ్చు. [29]యేసు జనసమూహమునకు ఆహారం పెట్టడానికి ఒక బాలుని భోజనాన్ని – అయిదు బార్లి రొట్టెలను ఉపయోగించారు (యోహాను 6:9). ఆ బాలుని కుటుంబం యొక్క ఆర్థిక స్థితిని అది సూచించవచ్చు. [30]ఆహారపు కొరత కలిగిన కరువు యిది కానట్టుంది. కలిగినవారికి ఆహారం లభ్యమౌతుంది.

[31]దర్శనంలోని ఈ భాగమందు చిత్రింపబడినట్లు నూనెయు ద్రాక్షారసమును అధికంగా లభిస్తుంది గాని ధాన్యం మాత్రం కొరతగా ఉన్నట్టుంది. "నీకు కావలసిన నూనెయు ద్రాక్షారసమంతయు" అని Eugene Peterson దీన్ని పేరఫ్రేజ్ చేశాడు: (*The Message: New Testament With Psalms and Proverbs* [Colorado Springs, Colo.: NavPress Publishing Group, 1995], 618). [32]8వ వచనంలో "చంపుటకు" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం 4వ వచనంలోని "వధింపబడు" అనే పదం ఒకటే కాదు. (The KJVలో రెండు చోట్ల "kill" అనే ఉంది.) దీనిని బట్టి మరణాలనేవి ఎక్కువగా హింసకు ఫలితంగా కలిగినవి కావు మానవ జాతిని సాధారణంగా అవమానపరచినట్టుగా. [33]ప్రకటన, పుస్తకం 1లో "ప్రభువు ఎరుగును" అనే పాఠం 1:18లోని నోట్సు చూడు. [34]Jim McGuiggan, *The Book of Revelation,* Looking Into the Bible Series (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 102. [35]8వ వచనంలో "ఖడ్గము" అని తర్జుమా చేసినది, 4వ వచనంలో ఖడ్గము అని తర్జుమా

చేసింది ఒకే మాటనుండి కాదు. ఈ పాఠంలోని 22వ ఫుట్ నోట్ చూడు. ఇది పెద్ద యుద్ధపు ఖడ్గము. [36]"తెగులు" అని వాడబడింది "మరణము" అనేదాన్ని సూచించేదే (KJV చూడు). ఇది అనేకమైన జనులను చంపే తెగులుకు ప్రాచీన కాలంవారు వాడేవారు: నల్ల మరణం (బుబోనిక్ తెగులు), ఎర్ర మరణం (స్మాల్ పాక్స్), తెల్ల మరణం (క్షయ). 8వ వచనం "మరణము," "చంపు" పదాలను ముందుగానే ఉపయోగించింది. ఇక్కడ మరణమనేది ఆయా రకాల తెగులును సూచించవచ్చు. [37]బైబిలు వ్రాయబడిన దినాల్లో, పట్టణాలు నాశనం చేయబడినప్పుడు, అడవి జంతువులు ఎక్కువగా విస్తరించి సాధారణంగా ఆ ప్రాంతంలో వర్ధిల్లాయి (యిర్మీయా 9:11; 10:22; 49:33; 50:39). [38]ఏడు బూరలు, ఏడు పాత్రల వరుస అలాటి విపత్తులను రోమును హెచ్చరించి ఆపై శిక్షించడానికి ఉపయోగింపబడ్డాయి. [39]లోకము, లేక మానవ జాతి యొక్క అంకె "4" ఇక్కడ ఘటసర్పాలుంటాయి, అనేది ప్రకటన 1లో కన్పించే సింబాలిక్ భాషా భావాన్ని చూడు. అందరు మనుష్యులు కొంతవరకు ఈ నాలుగు రౌతులవలన బాధింపబడతారు. [40]6:4లోని "వధింపబడిన" అనే మాట యేసు మరణాన్ని వర్ణించడానికి వినియోగింపబడిన మాటయు ఒక్కటే 5:6, 9, 12 మరియు 6:9లోని హతసాక్షుల మరణం, 6:4లోని భావాన్ని కూడ గుప్తం చేసి యేసును వెంబడించినవారు ప్రత్యేకంగా వధింపబడతారని గుప్తం చేసింది.

[41]Efird, 71. [42]Graham, viii. [43]Eldred Echols, *Haven't You Heard? There's a War Going On!: Unlocking the Code to Revelation* (Fort Worth, Tex.: Sweet Publishing, 1995), 72. [44]ఇంపీరియలిజం వెంట యుద్ధం, యుద్ధం వెంట ఆర్థిక కష్టాలు వగైరాలు వెంటాడుతాయి. [45]ఈ పుస్తకంలో కన్పించే నలుగురు రౌతుల Brain Watts' యొక్క కాంపోజిట్ డ్రాయింగును చూడు. [46]Earl F. Palmer, *1, 2, 3 John & Revelation,* The Communicator's Commentary Series, vol. 12 (Dallas: Word Publishing, 1982), 177. [47]భూమిమీద నాల్గవవంతు అంటే బహు జనులులా వినిపిస్తుంది, కాని మరణాన్ని గూర్చి మనం మాట్లాడుతున్నట్టు మనస్సులో ఉంచుకో. కాలక్రమంలో మనుష్యులందరు చచ్చేవారే కాని ప్రకటన సింబాలిజంలో "నాల్గవ వంతు" అంటే ప్రాథమికంగా అందరు కాదు అని అర్థం. "ఇక్కడ ఘటసర్పాలుంటాయి!" అనే ప్రకటన 1వ పుస్తకంలోని "నాల్గవ" అనేదాని సింబాలిక్ అర్థం చూడు. [48]ఈ పాఠాన్ని ప్రసంగంగా ఉపయోగించినట్టయితే, విధేయత ద్వారా తమ విశ్వాసాన్ని వ్యక్తపరచేలా శ్రోతలను ప్రోత్సహించు (మత్తయి 7:21; మార్కు 16:16; లూకా 6:46; అపో. 2:38).

## రివ్యూ మరియు చర్చకొరకైన ప్రశ్నలు

1. వార్తాపత్రికల్లో గాని, వార, మాస పత్రికల్లో గాని "అపోకలిప్స్," "హార్మొగెద్దోన్," "మిలేనియం" లేక "నలుగురు గుర్రపు రౌతులు" అనేవి నీవు చూచావా విన్నావా? పత్రికలు ఈ మాటలను సరిగా ఉపయోగిస్తాయా?
2. జెకర్యా 1, 6లోని గుర్రాలను ప్రకటన 6:1–8లోని వాటితో పోల్చి చూడు. ఏ విషయంలో అవి ఒకేరకంగా ఉన్నాయి? ఏ విషయంలో వ్యత్యాసంగా ఉన్నాయి?
3. మొదటి గుర్రంమీద కూర్చుండినవాడు ఏ విధంగా పార్తీయుల రౌతుగానున్నాడు? ("రోము యొక్క వైరి: పార్తీయ" అనే వ్యాసం "ప్రకటన 1లో" చూడు.)
4. తెల్లని గుర్రంమీద కూర్చున్నవాడు క్రీస్తు అనడానికి పక్షంగాను వ్యతిరేకంగాను ఉన్న వాదాలను చర్చించు.
5. "ఏకాధిపత్యం" అనే మాటకు రచయిత భావమేమి? (ఫుట్ నోట్సు చూడు.)
6. ఎర్రని గుర్రము దాని రౌతు దేనిని సూచిస్తుంటాయి?
7. నల్లని గుర్రము దాని రౌతు దేనిని సూచిస్తుంటాయి?
8. "దేనారం" అంటే ఏంటి? "దేనారమునకు ఒక సేరు గోధుమలనియు, దేనారమునకు మూడు సేర్ల యవలనియు" అనే ప్రతిపాదనలో ఏమి

గుప్తమైయుంది?


9. ఇంతటి అధిక ధరలను నీవెప్పుడైనా అనుభవించావా, లేక అనుభవించినవారిని నీవు ఎరుగుదువా? దాన్ని గూర్చి చెప్పు.
10. పాండుర వర్ణము గల గుఱ్ఱము దాని రౌతు దేన్ని సూచిస్తారు?
11. మరణము పాతాళ లోకం ఎలా కలిసి పని చేస్తాయి?
12. మరణము పాతాళ లోకంచే ఉపయోగింపబడే నాలుగు సంగతులను చర్చించు.
13. యెహెజ్కేలు 14:21 సందర్భాన్ని చదివి, "యెరూషలేముపై దేవుని తీక్షణమైన నాలుగు తీర్పులను వివరించడానికి సిద్ధంగా ఉండు."
14. ఈ పాఠం ప్రకారం, నలుగురు రౌతులను గూర్చిన సాధారణమైన, ప్రత్యేకమైన దర్శనపు నొక్కులేవి?
15. ఈ పాఠం ప్రకారం, భయంకరమైన రూప చిత్రాలతో దేవుడు ఈ ముద్రలను ఎందుకు ఆరంభించాడు? సాధ్యమయ్యే యితరమైనవాటిని నీవు ఆలోచించ గలవా?

## అపోకలిప్స్ యొక్క నలుగురు రౌతులు

| | | |
|---|---|---|
| పాపభరితుడగు మనిషి | (1) విజయోత్సవం – పేరాశపరుడు, ఏకాధిపత్యపు లక్షణంలో కన్పించినట్టు (యితరులపై, ప్రత్యేకించి క్రైస్తవులపై విజయం పొందినట్టు కనబడు).<br>(2) కలత–అల్లరి – అనేకమంది అమాయకులను (ప్రత్యేకించి క్రైస్తవులను) వధించే యుద్ధాన్ని చిత్రిస్తుంది.<br>(3) శోధన–బాధ – వధింపబడినవారిమీద (ప్రత్యేకించి క్రైస్తవుల మీద) ఆర్థిక యిబ్బంది. | క్రైస్తవులు రెండంతల భాగం పొందడంలో |
| పాపభరితమగు లోకం | (4) కష్టము–విపత్తు – లోకమంతట అనుభవించింది, అనేక అసహజమైన కారణాలవలన మరణంచే శిఖరాగ్రమునంటుకొంది (క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు కూడ). | |



**మొదటి రౌతు (6:1, 2)**



**రెండవ రౌతు (6:3, 4)**



**మూడవ రౌతు (6:5)**



**నాలుగవ రౌతు (6:7, 8)**